# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 18 జనవరి 2025

Digital Edition


## కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు గ్రామాల్లో మరో సర్వే





ప్రజా గొంతుక డెస్క్ 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని ప్రకటించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండల మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్న%ా% 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు.ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదని వివరించారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి,కొత్త కుటుంబాలు , మార్పులు చేర్పులు ,అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త అన్నారు. వారికి జనవరి 26 నుండి రేషన్ కార్డులు ఇస్తుందని ప్రకటించారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి , ప్రజా ప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చు..పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇందులో ఎలాంటి కన్ఫ్యూజన్ లేదు.. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే దానిని నమ్మవద్దని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

## ఏపీ కేబినెట్ వరాల జల్లు!

ప్రజా గొంతుక డెస్క్ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కేంద్రం పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన రోజే రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నదాత సుఖీభవ నిధులు సైతం రైతుల ఖాతాల్లో డిపాజిట్ చేయాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం పేదలకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి సైతం ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డయాఫ్రంవాల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని నిర్ణయించింది. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించిన సందర్భంగా కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ కేబినెట్ తీర్మానించింది.మంత్రివర్గ సమావేశం తర్వాత.. మంత్రులు, ఎంపీలు జోనల్ ఇంచార్జిలతో చంద్రబాబు తన నివాసంలో సమావేశం అయ్యారు. నామినేటెడ్ పదవులు, టీడీపీ సభ్యత్వానికి సంబంధించి అంశాలపై చర్చించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని, కొన్ని శాఖలకు సంబంధించి ఎంపీలు దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. మంత్రులు, ఎంపీలు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేలా ఈ మీటింగ్ లో కార్యాచరణ రూపొందించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు జనంలోకి తీసుకువెళ్లేలా మంత్రులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.



## 37 రోజులు కాదు.. 370 రోజులు జైల్లో పెట్టుకో

ప్రజా గొంతుక డెస్క్ 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో.. భయపడేటోడు ఎవడూ లేదు అని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు.కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో. నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం.. అడుగూతనే ఉంటాం. పేదల తరఫున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు.. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతుభరోసా కింద ఎకరానికి 17500 చొప్పున బాకీ ఉన్నాడు.. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి.. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా ..? బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా..? పెళ్లైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు.. పచ్చి అబద్ధాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా.. పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు.



## కమలం నుంచి పిలుపు

ప్రజా గొంతుక డెస్క్ భారతీయ జనతా పార్టీ కన్ను చిరంజీవిపై పడింది. ఆల్రెడీ ఆయన తమ్ముడు పవన్ కళ్యాణ్ తన అన్నలా కాకుండా గెలిచి చూపిస్తానని చెప్పి మరీ జనసేన పార్టీని నిలబెట్టుకున్నారు. రెండు స్థానాల్లో పోటీ చేస్తే ఆ రెండింట్లోనూ ఓడిపోయిన ఆయన.. మొన్న జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన సీట్లన్నింటిలో గెలిచి తన సత్తా నిరూపించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి స్థానంలో రాజకీయాల్లో కీలక పరిణామాలకు శ్రీకారం చుట్టుతున్నారు. అయితే.. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కూటమిగా పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. జనసేన సపోర్ట్ కూడా భారతీయ జనతా పార్టీకే ఉంది. ఇదే అదనుగా చూసి ప్రధాని నరేంద్ర మోదీ మెల్లిగా చిరంజీవిని కూడా కమలంలోకి ఆహ్వానించాలని ప్లాన్ వేస్తున్నారు.దీనిని బట్టి ఆయన పొలిటికల్ రీఎంట్రీ ఇవ్వబోతున్నారని అంటున్నారు పరిశీలకులు. సొంత పార్టీ పెట్టుకుని చేరుకోలేని లక్ష్యాన్ని తమ్ముడు పొత్తు పెట్టుకున్న పార్టీలో చేరి సాధించాలని చిరు అనుకుంటున్నారా? అన్నది ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో పొలిటికల్ హాట్ టాపిక్. ఇటీవల బీజేపీ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు చిరు హాజరవడం.. అటు ప్రధాని మోదీ కూడా పవన్‌తో పాటు చిరంజీవితో కూడా సఖ్యతగా ఉంటున్నారు. దాంతో ఇక మెగాస్టార్ కాషాయ పార్టీలోకి వెళ్లబోతున్నారనే రూమర్స్ ఎక్కువైపోయాయి. తన సొంత పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసాక ఆ పార్టీ తరఫున కేంద్ర మంత్రి అయ్యారు చిరు. ఇక కాంగ్రెస్ అధికారం నుంచి దూరం అవ్వగానే ఆయన కూడా దశలవారీగా దూరం అవుతూ వచ్చారు. ఇటీవల కాలంలో అయితే అసలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొనడం కానీ ఆ పార్టీ కూడా ఆయన్ను పిలిచిన దాఖలాలు లేవు. పవన్ ఏపీలో యాక్టివ్ అయ్యాక కాంగ్రెస్ చిరుని కార్యక్రమాలకు పిలిచింది లేదు. ఇక పవన్ కళ్యాణ్ కూటమిలో భాగస్వామి అయ్యాక చిరు కాంగ్రెస్ వైపు చూడటం పూర్తిగా మానేసారట. కొన్నాళ్లు సినిమాలపై దృష్టి పెట్టిన చిరు.. ఇప్పుడు తిరిగి పాలిటిక్స్ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది



## ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

ప్రజా గొంతుక డెస్క్ పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కు అక్కడి కోర్టు పధ్నాలుగు ఏళ్ల జైలుశిక్షవిధించింది.అల్-ఖాదిర్ ట్రస్ట్ కు సంబంధించిన భూ అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాన మంత్రి ఇమ్రామ్ ఖాన్ కు స్థానిక కోర్టు శుక్రవారం 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఆయన భార్య బుష్రా బీబీకి కూడా 7 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఇమ్రాన్ ఖాన్ పై పలు ఆర్థిక నేరాల అభియోగాలను పదవి నుంచి దిగిపోయిన తర్వాతా మోపారు. ఆయనపై ఉన్న కేసుల్లో అతి పెద్దదైన కేసులో ఆగస్టు 2023లో అరెస్టు చేశారు.



## చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి ప్రగతి కోసం శ్రమిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

/సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సాయ సహకారాలతో నిరంతరం చౌటుప్పల పట్టణ అభివృద్ధి ప్రగతి కోసం శ్రమిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు జన్మదినం సందర్భంగా18.01.25 శనివారం రోజున ఉదయం 10:గంటలకి మున్సిపల్ ఉద్యోగులందరికీ,కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు అభిమానులు ముఖ్యులు వివిధ రంగాల వారు ప్రతి ఒక్కరు పాల్గొనగలరని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ తెలియజేశారు.

# చలో మనుకోట

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




ఈ నెల 19వ తేదీన జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీబీనగర్ మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఉద్యమకారుల ఫోరం యాదాద్రి జిల్లా అధికార ప్రతినిధి సోమవారం శంకర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రబాను నాయక్ బాదిని రాము గౌడ్ ఎండి మున్నా తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పాశుద్ధ కార్మికులకు సహాయం అందించిన నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 17:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిట్ల గ్రామంలో గ్రామ పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందకపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా గ్రామంలోని పలువురు నాయకులు మానవతా దృక్పథంతో వారికి తోచిన విధంగా సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దపులి రవి , బొందిల శ్రీనివాస్ గౌడ్ , గులయ్య గారి సుదర్శన్ , గులయ్య గారి శ్రీనివాస్ , గులయ్య గారి శ్రీశైలం , గులయ్య గారి వేణు , కిషోర్ రెడ్డి , అనిల్ గౌడ్ , పోచ గౌడ్ ,శ్రీధర్ గౌడ్ , జింక శ్రీకాంత్ ,జింక వెంకటేశం , సంద్ర సతీష్ , తలారి అశోక్ , పిల్లి శంకర్ , మ్యదరి నరహరి , మీ మ్యదరి యాదగిరి , సంద్ర కుమార్ , పిల్లి ఏ సాములు , పెద్దపులి శంకర్, మస్కురి కుమార్, బోను నర్సింలు , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణానికి చెందిన రాజేందర్ అనే వికలాంగ యువకుడు యూనివర్సిటీ కళాశాలలో పీజీ విద్యాబ్యాసం చేస్తూ ఆర్థిక ఇబ్బందులు కుంటుంబ సమస్యలతో బాధపడుతున్న వికలాంగుడు రాజేందర్, పేద నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హన్మకొండలోని తన నివాసంలో శుక్రవారం కలిసి ఆర్థిక ఇబ్బందులను వివరించగా స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హక్కున చేర్చుకొని నేనున్నానని తన కుమారుడు యంగ్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి గారిచే 12 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు





## ఎమ్మెల్సీ ఎంసి. కోటిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన యువసేన నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజకవర్గం జనవరి:17

నల్లగొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి(సాగర్) మండలం,బోయగూడెం(అశోక్ నగర్) నందు.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి,యువసేన నాయకులు.మాజీ సర్పంచ్ రంగశాయి నాయక్, గడ్డం సజ్జన్ ,రవీంద్ర చారి,షరీఫ్ ,ఇసుక మల్లి,గడ్డమీది నాగార్జున,రంగా,రవి.తదితరులు పాల్గొన్నారు



## ఖైతాపురం లో కెపిఎల్ 3 టోర్నమెంట్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

సంక్రాంతి పండుగ సందర్భంగా ఖైతాపురం గ్రామంలో కెపిఎల్ -3 టోర్నమెంట్ ఖైతాపురం ప్రీమియర్ లీగ్ -3 గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువత ను ఏకాతాటిపై తెవాలని క్రీడా రంగంలో ఆదర్శంగా నిలువాలని గ్రామంలో ఉన్న పెద్దలు టోర్నమెంట్ కి వివిధ సహకారంతో ముందుకు వచ్చారు.దీనికి సహకరించిన మొదటి బహుమతి ఆరెంజ్ డ్రిల్లింగ్ టీం సభ్యులు సురేందర్ రెడ్డి, రెండోవ బహుమతి గోపి మహేష్ గౌడ్, టీం స్పాన్సర్లుగా గోపి ప్రభాకర్, లింగేశ్వర్ రెడ్డి, లింగస్వామి, ఉపేందర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, షీల్డ్ దాతగా మధు సుధాన్ రెడ్డి,టెంట్ హౌస్ దాతగా కందకట్ల వెంకట్ రెడ్డి, గ్రౌండ్ కీలింగ్ దాతగా గుడ్డేటి ప్రవీణ్ సహకరించడం జరిగింది.కెపిఎల్ -3 టోర్నమెంట్ మొదటి బహుమతిని 50,116/- రూ.లు ఈగల్ స్కాడ్ టీం స్పాన్సర్ మరియు టీం ప్లేయర్ లోకి అందజేయడం జరిగింది.అదే విధంగా రెండోవ బహుమతిగా 30,116/- రూ.లుగా ఆర్ బీ స్ట్రైకర్ స్పాన్సర్ల మరియు టీం సభ్యులు దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న పెద్దలు మరియు యువత అందరు పాల్గొన్నారు.

## ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంఐ.టి.ఐ పాసైన అభ్యర్థులకు జిల్లాపరిధిలోని వివిధ పరిశ్రమలలో అప్రెంటిషిప్ మేళ, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళ ( పీ.ఎం.ఎన్.ఏ.ఎం) ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ భద్రాచలం, కృష్ణ సాగర్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనదని ఆర్.ఐ.టి.ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఇందు నిమిత్తం ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులుఅందరూ ముందుగా %ఴఴఴ.ఖజూజూతీవత్ఱఴెవంష్త్రఱజూఱఅఎఱఖు.శీతీస్ర.ఱఅ% నందు వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపిని ఒక బయోడేటా ఫామ్ ను మరియు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేట్ ప్రధానాచార్యులు పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటిషిప్ ఖాళీల వివరాలతో ఈనెల 20 ఉదయం పది గంటలకు ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ భద్రాచలం కృష్ణ సాగర్ నందు హాజరుకావాలని అన్నారు.కావున ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పేద విద్యార్థికి లాప్ టాప్ బహూకరించిన దొంతి అవియుక్త్ రెడ్డి


ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన ప్రభుదాస్ కుమారుడు మంతెన సన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనిరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏమ్మెల్యే తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి సహకారంతో ఏసర్ కంపెనీకి చెందిన 55990 రూపాయల విలువ గల లాప్ టాప్ ను పేద విద్యార్థి మంతెన సన్నీకి బహూకరించగా మంతెన సన్నీ దొంతి అవియుక్త్ రెడ్డి కి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు

## దశావతారాలతో స్వయంబూ గా వెలసిన శ్రీ ఆదిమహా విష్ణు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామములో ఉన్న శ్రీ ఆదిమహా విష్ణు స్వామివారిని దర్శించుకున్న యాదగిరి గుట్ట ట్రాఫిక్ ఎస్ ఐ కృష్ణ భువనగిరి ట్రాఫిక్ ఎస్ ఐ వెంకట్ గౌడ్.తెలంగాణా లోనే ఏకైక విష్ణు దేవాలయం, దశావతారాలతో ఉన్న స్వయంబూ గా వెలసిన శ్రీ ఆదిమహా విష్ణు స్వామి వారిని దర్శించుకోవడం మా అదృష్టం అని వారు ఆనందాన్ని వ్యక్త పరిచారు.వారిని దేవాలయ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్, కోశాధికారి కొయిగూర బాబు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ అర్చకులు హరి, బొమ్మ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కీ శేఅరికె మశన్నగారిభౌతిక కాయానికి నివాళులర్పించిన అప్రోజ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు పెబ్బేరు మండలం

ప్రజా గొంతుక పెబ్బేరు



పెబ్బేరు పట్టణంలోని 11వ వార్డుకు చెందినఅరికె మశన్న గారు అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అప్రోజ్ వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేయడం జరిగింది. మరియు ఎంఐఎం పార్టీ సెక్రెటరీ అమెర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘాల ప్రతినిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తెలంగాణలో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇవాళ జనరల్ అడ్మినిస్ట్రేషన్ (సర్వీస్ వెల్ఫేర్) డిపార్ట్‌మెంట్ జీవో విడుదల చేసింది. రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు 'అదర్ డ్యూటీ'(ఓడీ) సౌకర్యం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఓడీ పొందిన సంఘాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు విధులకు హాజరు కావాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక సెలవులు మంజూరవుతాయి. ఈ క్రమంలోనే 8 సంఘాలకు ఓడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సెంట్రల్ హైద్రాబాద్(టీఎన్‌టీఓ), తెలంగాణ క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్), స్టేట్ టీచర్స్ యూనియన్ ఆఫ్ తెలంగాణ స్టేట్(ఎస్‌టీయూటీఎస్), తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్), ప్రొగ్రెసీవ్ రికగ్నైస్డ్ టీచర్స్ యూనియన్ టీఎస్ (పీఆర్‌టీయూటీఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (టీఆర్‌ఈఎస్‌ఏ) సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం ఓడీ సౌకర్యం కల్పించింది.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనకార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల సుబ్బం పేటలో 1991-1997 మధ్యకాలంలో చదివినటువంటి పూర్వ విద్యార్థులు కలిసి ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఆనాటి కాలంలో విద్యను బోధించినటువంటి గురువులను స్మరించుకోవడం,ప్రాథమిక స్థాయిలో బోధన చేసిన గురువులు శ్రీ.డీ.వీ. సుబ్బారావు.ఎస్ ఏ రిటైర్డ్, పి. మురళి మనోహర్ ని పూర్వ విద్యార్థి కాక రాంబాబు టీచర్ అధ్యక్షతన కుటుంబ సభ్యులతో ఘనంగా సత్కరించుకోవడం జరిగింది.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి ఉపాధ్యాయులుగా ఉన్న వీరి విద్య బోధనలో క్రమశిక్షణతో, నిబద్ధతతో చదివి నా జీవితంలో ప్రయోజకులుగా వివిధ రంగాలలో ఉద్యోగులుగా ఉపాధ్యాయులుగా,వివిధ రంగాల్లో ఉద్యోగులుగా ఎదిగామని మాట్లాడడం జరిగింది. అలాగే తమ ఊరిలో ఉన్న పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని తెలియజేసినారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పి.వి.రామన్ సీనియర్ ఉపాధ్యాయులు,మీకోసం మేమున్నా%శీ% అధ్యక్షులు డాక్టర్.లయన్ నీలి ప్రకాష్,గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు పి. శ్రీను.పిడి , ఎస్.ఆంజనేయులు ఎస్ ఏ, కె.సత్యనారాయణ.ఎస్.జి.టి,కె.రాంబాబు హెల్త్,కె.శ్రీను ఎస్జిటి,కె.ప్రభాకర్ పిసి, కె.సంసోన్. పి సి,కె.వెంకటరమణ. పిసి వై.బుల్లెమ్మ ఎస్సార్ అసిస్టెంట్,కె.సరోజినీ, కె.సడాలు,కె. అమ్మాజీ కె.విజయలక్ష్మి, కె.నాగమణి గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై మాట్లాడే హక్కు బి ఆర్ఎస్ పార్టీకి లేదు పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

## ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



అభివృద్ధిపై మాట్లాడే హక్కు బి ఆర్ఎస్ పార్టీకి, నాయకులకు లేదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అభివృద్ధి నిధులపై మాట్లాడే అర్హత ఇప్పుడు లేదని 5 సంవత్సరాలు ప్రజలు నిన్ను ఆదరిస్తే కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన అని చెబుతున్న నువ్వు అభివృద్ధి ఎక్కడిది అక్కడే అస్తవ్యస్తంగానే వదిలిపెట్టి పోయావన్నారు, రోడ్లుగాని, కమిటీ హాల్ గాని, మోడల్ మార్కెట్ గాని, నాన్ వెజ్ మార్కెట్ గాని, పాకాల ఆడిటోరియం గాని, ఇవన్నీ తెచ్చి ప్రజల ధనాన్ని నిధులను దుర్వినియోగం చేసి మధ్యలో వదిలేసి వెళ్లిన చరిత్ర కదా అన్ని అన్నారు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వాటన్నిటిని కూడా నిక్కచ్చిగా పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి నిధులు మేమే తెచ్చామని ప్రగర్భాలు పలకవలసిన అవసరం లేదని ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి నిధులు మంజూరు కావడం జరుగుతుందని వారే అభివృద్ధి చేయడం జరుగుతుంది కానీ మాజీ ఎమ్మెల్యే నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చోటా మోటా నాయకులు పత్రిక సమావేశాలు పెట్టి విమర్శించే అర్హత వాళ్లకు లేదని రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే దొంతిని విమర్శించే నైతిక హక్కు అర్హత పత్రిక సమావేశాలు పెట్టే నాయకులకు లేదన్నారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతో అధికారికంగా ఎదిగి స్వార్థం రాజకీయల కోసం పార్టీలు మారిన మీరు ఎమ్మెల్యే దొంతిని విమర్శించే హక్కు ఉందా అని ప్రశ్నించారు మీరు భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూపాయలు 40కోట్లతో పట్టణంలో అన్ని వార్డులల్లో సీసీ రోడ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తున్నామని అన్నారు ఇకపై పత్రిక సమావేశాలు పెట్టి నైతిక విలువలు మర్చిపోయి మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధతిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు,

# గుడి మల్కాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తెల్లారి మల్లేష్ ,ప్రమాణస్వీకారం

వారికి శుభాకాంక్షలుతెలిపిన కార్యక్రమంలో శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం మహాసభ నాయకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెల్లారి మల్లేష్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికై నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ పాల్గొని తన ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు మల్లేష్ కి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా, తెల్లారి మల్లేష్ ముదిరాజ్ నేతృత్వంలో మరింత అభివృద్ధి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేయబడింది. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి, సమాజానికి ఆయన సేవలు మరింత విస్తరించాలని ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రజానీకం హాజరై మద్దతు తెలిపారు.మల్లేష్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలుపుతూ, తదుపరి విజయాలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాం.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణ చేసిన రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు

:- కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన జూపల్లి కృష్ణారావులి
ప్రజా గొంతుక న్యూస్/చినంబావి ప్రతినిధి/ జనవరి 17:-



ఈరోజు చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షాన, పేద ప్రజల, సామాన్యుల పక్షాన ఉండి ప్రజాస్వామ్యయుత పాలనను అందిస్తుందని తెలియజేశారు. ప్రతిపక్ష హోదాలో ఉండి నిర్మాణ పరమైన సూచనలు సలహాలు ఇవ్వవలసింది పోయి అడ్డగోలు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని కానీ వారి మాటలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని మాట్లాడారు. ఈ ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ఇప్పటికే ఇరవై రెండు వేల కోట్ల రుణమాఫీ చేసిందని మిగతా రైతులకు కూడా ఎవరైతే రెండు లక్షల వరకు రుణం తీసుకొని చిన్న చిన్న పొరపాట్లవల్ల ఆగిపోయాయో వారిరుణాలను కూడా త్వరలోనే మాఫీ చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 26వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, పథకాలు కూడా అమలు చేయబోతున్నామని ఈ ప్రభుత్వ పథకాల అమలులోఎలాంటి అవినీతికి తావు లేకుండా గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలియజేశారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతుల, పేదల, పక్షాన నిలబడే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యువ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తలు సమావేశానికి వేలాదిగా తరలిరావాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అన్నెపాక సంజీవ మాదిగ జనవరి 17 ప్రజా గొంతుక కొండమల్లేపల్లిబీ



మాదిగ,మాదిగ ఉపకులాల, ఏబిసిడి వర్గీకరణ పోరాటాల కోసం హైదరాబాదులో మేడి పాపన్న,ఆధ్వర్యంలో జరిగే ముఖ్య కార్యకర్త ల సమావేశానికి కదలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అన్నెపాక సంజీవ మాదిగ అన్నారు. నల్గొండ జిల్లా కొండ మల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగ మాదిగ ఉపకులాల ఏబిసిడి చట్టబద్ధమైన,డిమాండ్ అని అత్యుత్తమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమని, అదేవిధంగా ఆ రోజున శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏబిసిడి వర్గీకరణకు పూర్తి మద్దతు ఇస్తున్నామని అన్నారు వర్గీకరణ అమలు కాకముందే ఉద్యోగ నియామకాలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన నిరుపేదలకు ఇందిర ఇండ్లుఇచ్చే విధంగా చూడాలని అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డప్పు చెప్పు వృత్తిదారులకు, 4000 రూపాయల పెన్షన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహా గర్జనకు గ్రామ గ్రామం నుండి మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రసాద్, సహదేవుడు, చిన్న యాదయ్య,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంపీఎఫ్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 17/



సింగరేణి భవన్ కోల్ మైన్స్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్వో) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో 2025 జనవరి 17 శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి శ్రీ విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవల అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ గుర్తుచేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతోపాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్సియల్ సలహాదారు మిస్ నిరుపమా కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎంపీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, శ్రీ డిడి.రామానందన్, రాకేష్ కుమార్ , ఆశీశ్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఎస్ఈసీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు. సింగరేణి డైరెక్టర్లు శ్రీ డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ శ్రీహరిచౌరి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఓ అబద్ధాలకోరు

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అబద్ధాల కోరు అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. 6 గ్యారెంటీల పేట 420 హామీలు ఇచ్చి తెలంగాణలో ఆదికారింలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని సంపత్ రావు తీవ్రంగా దుయ్యబట్టాడు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో నిన్న రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల అమలు కానీ హామీలు ఇచ్చి వాటి అమలు బాధ్యత తనదేనని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు ఏ రకంగా గ్యారంటీ ఇస్తాడని సంపత్ రావు ప్రశ్నించాడు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు ఢిల్లీ ప్రజలకు తెలుసని, రేవంత్ రెడ్డి హామీలను నమ్మే పరిస్థితిలో ఢిల్లీ ప్రజలు లేరని సంపత్ రావు అన్నారు. గతంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను లిక్కర్ కుంభకోణంలో అరెస్టు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ అతనికి అండగా నిలబడి, రాజకీయ కక్షలో భాగంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేజ్రీవాల్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని గగ్గోలు పెట్టిన రేవంత్ రెడ్డి,(కాంగ్రెస్ పార్టీ) నిన్న ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి మరి లిక్కర్ స్కాం సూత్రధారి కేజ్రీవాల్ అని చెప్పడం జరిగిందని సంపత్ రావు గుర్తు చేశాడు. ఇప్పటికైనా కేజ్రీవాల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నిజం తెలుసుకున్నందుకు సంతోషమన్నారు. ఓట్లు, సీట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుంది అనడానికి నిన్న రేవంత్ రెడ్డి ఢిల్లీలో మాట్లాడిన మాటలు నిదర్శనమని సంపత్ రావు ఆరోపించారు. మొన్న జరిగిన మహారాష్ట్ర,హరియన ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చారని, కానీ అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టారని సంపత్ రావు గుర్తు చేశాడు. రేపు జరగబోయే ఎన్నికల్లో కూడా ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని సంపత్ రావు అన్నారు. ఢిల్లీలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని సంపత్ రావు జోస్యం చెప్పారు.

# ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

ప్రశ్నించే గొంతుక,నిరంతరం



ప్రజా సమస్యలపై పోరాడే యోధుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను నల్గొండ జిల్లా దేవరకొండ కొండమల్లేపల్లి పట్టణలలో అంబేద్కర్ విగ్రహాల వద్ద అటహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్యూన్యూస్ శనార్తితెలంగాణ దేవరకొండ ఇన్చార్జ్ అడేపు సతీష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా ప్రతిపక్షంలో ఉన్న అధికారపక్షంలో ఉన్న అక్షరం ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ ఎప్పటికప్పుడు నిజాలను నిర్భయంగా చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పాలకుల అవినీతి ఆగడాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ అంచలంచలుగా ఎదిగారని ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని తన భుజాలపై వేసుకొని బీసీలను చైతన్య పరుస్తూ రాజ్యాధికారం లక్ష్యంగా పని చేస్తున్నటువంటి తీన్మార్ మల్లన్న ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ధైర్యానికి నిలువెత్తు నిదర్శనం మల్లన్ననే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లికంటి ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి,సహదేవుడు,అంజి,గిరి,సుమన్,హాబీబ్, ప్రజా సంఘ నాయకులు రమేష్ గ్యార గిరి మార్కెట్ డైరెక్టర్, రమేష్ వెంకటేష్ రిపోర్టర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తల్లారి మల్లేష్

శుభాకాంక్షలు తెలిపిన కే. నరసింహ, జుర్కి రమేష్ పటేల్‌లి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రముఖుడు తల్లారి మల్లేష్ గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రముఖులు కే. నరసింహ, జుర్కి రమేష్ పటేల్ హాజరై తల్లారి మల్లేష్ కి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లేష్ నాయకత్వంలో వ్యవసాయ మార్కెట్ మరింత అభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజానీకం, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు. మల్లేష్,రైతుల సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.తల్లారి మల్లేష్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన కార్యాచరణ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాం.

# ముగ్గులపోటీ విజేతలకు రామకోటి బహుమతుల ప్రధానం

హిందువులు పవిత్రంగా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తాలూకా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలో 455 మంది మహిళలు పాల్గొన్నారు.





ప్రథమ బహుమతి విజయలక్ష్మి, ద్వితీయ బహుమతి మంజుల, త్రుతీయ బహుమతి కవితలు గెలుపొందగా 50 మందికి కన్సోలేషన్ బహుమతులను సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు శుక్రవారం నాడు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ తెలుగు సాంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు ఉన్నాయన్నారు. ప్రతి మహిళా కూడా నువ్వా, నేనా అన్నట్టుగా పోటీ పడి మరీ ముగ్గులు వేశారన్నారు. గత 25 సంవత్సరాలనుండి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఠల్, గంగిశెట్టి ఉమేష్, ఉప్పల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు చీర, పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగింపు

హుజురాబాద్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ గాడిదపై ఊరేగింపు. కౌశిక్ రెడ్డి రౌడీ రాజకీయాలు మానుకోవాలి.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలను విమర్శించడానికి నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగించి అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ని మంత్రులను దూషించడం మానుకోవాలని తన నోటి దురుసుతో సంచనల కొరకు మీడియాలో కనబడాలని తాపత్రయం మానుకోవాలని హెచ్చరించారు. ఇంకోసారి సీఎం, మంత్రుల జోలికి కౌశిక్ రెడ్డి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హుజురాబాదులో కౌశిక్ రెడ్డిని అడుగడుగున అడ్డుకొని భౌతిక దాడులకు దిగాల్సి వస్తుందని చల్లూరి రాహుల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ.మండల,కమిటీలు,కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు,పట్టణ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీ. శే. గుర్క మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థం నిర్వహించిన

చల్లంపల్లి ప్రీమియర్ క్రికెట్ లీగ్-5 విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన గుర్క శ్రీకాంత్ యాదవ్ ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





క్రీ.శే. గుర్క మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన చల్లంపల్లి ప్రీమియర్ క్రికెట్ లీగ్ సీజన్ 5 విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుర్క శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా:మొదటి బహుమతి రూ. 15,000/-రెండో బహుమతి రూ. 10,000/- విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులువివిధ గ్రామాల ప్రతినిధులు,స్థానిక క్రికెట్ క్రీడాకారులు,సమాజ నాయకులు.ఈ సందర్భంలో శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థం ఇలాంటి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, యువత క్రీడల వైపు దృష్టి పెట్టి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని, ప్రతి క్రీడాకారుడు పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చల్లంపల్లి ప్రీమియర్ లీగ్ విజయవంతం కావడంలో పాత్ర వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఛలో మానుకోట కు ఉద్యమ కారులు తరలిరండి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు ఈనెల 19న శనివారం మానుకోట పట్టణం నుండి అమరవీరుల స్తూపం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవయాత్రకు తెలంగాణ ఉద్యమకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా టి యు ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతి తెలంగాణ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని మరియు గృహాన్ని నిర్మించుకునేందుకు 10 లక్ష రూపాయలు సహాయం చేస్తానని ప్రకటించింది . 6 గ్యారంటీల పథకంలో 6వ గ్యారంటీగా ఈ అంశాన్ని పొందుపరిచింది . మిగతా 5 గ్యారంటీల పథకాలను అమలు చేస్తూ ఆ అంశాలను పత్రికా ముఖంగా సమావేశల లో చెప్పడం జరుగుతుంది . 6వ గ్యారంటీ అయిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాత్రం ఎక్కడా కూడా ఏ ప్రజా ప్రతినిధి కూడా ప్రస్తావించడం లేదు ఎందుకని ? తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వానికి ఏమీ అన్యాయం చేశారు.గత ప్రభుత్వం కూడా ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది అప్పుడు ఉద్యమకారులందరూ తమ బలాన్ని గడిచిన ఎన్నికలలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని గద్దెదించారు .సోనియా గాంధీ మీద మాకు అపారమైన గౌరవం ఉంది . ఇకనైనా సోనియా గాంధీ చొరవతో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని మాకు నమ్మకం ఉంది . ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకాల ఫోరం మండల కన్వీనర్ గట్టు సుధాకర్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖాలీల్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజా దీవెన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



పాఠ కులకు అభిరు చికి అనుగుణంగా అప్రతిహతంగా ప్రజా దీవెన డిజిటల్ దినపత్రిక ముందుకు సాగుతో%శీ%దని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ప్రజా 'దీవెన '2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్ర వారం ఎస్పీ కార్యాలయంలో ప్రజా దీవెన పత్రిక బ్యూరో చీఫ్, జిల్లా జర్న లిస్టు యూనియన్ అధ్యక్షుడు గుండగోని జయశంకర్ తో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీడియా రంగంలో ప్రస్తుతం డిజిటల్ మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. పత్రికారంగ%శీ% నిర్దిష్ట నియమావళి ప్రకారం డిజిటల్ మీడియా తనకు తానుగా లైన్ నిర్దేశించుకుని మంచి విలువలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల వార్తలు అతితక్కువ సమ యంలో సమాజానికి అందిస్తున్న ప్రజా దీవెన మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రజా దీవెన వెబ్ సైట్ లో జిల్లా సమగ్ర సమాచారమే కాకుండా రాష్ట్ర స్థాయి వార్తలను ఎప్పటిక ప్పుడు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నందుకు ఆయన ప్రజా దీవెన యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నల్లగొం డ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్ లు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ గుండగోని జయ శంకర్ ఆధ్వర్యంలో వెలువడుతున్న ప్రజా దీవెన డిజిటల్ దినపత్రిక, వెబ్ సైట్ దినది నాభివృద్ధి చెంది మరింత బలోపేతంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మధ్యతరహా పత్రికగా కొనసాగుతున్న ప్రజా దీవెన ప్రధాన మీడియా రంగాలకు తీసిపోకుండా వార్తల కవరేజి విషయంలో సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతున్నందుకు యాజమాన్య%శీ%, సిబ్బందిని అభినందించారు.ప్రజా దీవెన నల్లగొండ బ్యూరో ఇంచార్జ్ మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నల్లగొండ ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపల్లి రవికు మార్, ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి ఉబ్బని సైదులు, వెంకట్ రెడ్డి, స ల్వాది జానయ్య, వీడియో జర్న లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లి మల్లేష్ యాదవ్, జానీ, ముచ్చర్ల శ్రీనివాస్, రాజు, బోగారి రామకృష్ణ, కత్తుల హరి, స్వామీ, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణం ను 150 కోట్లతో అభివృద్ధి చేశాం

/వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల పట్టణాన్ని 150 కోట్లతో అభివృద్ధి పదంలో గత పదేళ్ల కాలంలో నడిపినట్లు మున్సిపల్ చైర్మన్ రాజు విలేకరు సమావేశంలో తెలియజేశారు చౌటుప్పల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 100 కోట్లు వెచ్చించి సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణం 90% నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఒకటి రెండు వార్డులలో కొంత ఎక్కువ తక్కువ జరిగిన పురపాలక వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాధించడం జరిగిందని అన్నారు టాప్ ఐడిసి ఐదు కోట్లు హెచ్ఎండిఏ నిధులతో రోడ్లు మురికి కాలువలు మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు .20 కోట్లతో అమృత్ పథకం కింద ట్యాంకుల నిర్మాణం కొనసాగుతుందని అన్నారు 32 కోట్లతో 100 పడకల హాస్పిటల్ నిర్మాణం 10 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం 18 కోట్లతో చిన్న కొండూరు రోడ్డు నిర్మాణం 10 కోట్లతో వలిగొండ రోడ్డు విస్తరణ కార్యక్రమము చేపడుతున్నామని అన్నారు. దీనితో పాటు ఇప్పటికే తంగడిపల్లి రోడ్లు విస్తరణ పూర్తయిందని మరియు నాగులకుంట సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని తెలియజేశారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజన్ తో ఈ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు చౌటుప్పల్ మెట్రో ట్రైన్ విస్తరణ పొడిగింపు కోసం ప్రతిపాదించాం అన్నారు. పురపాలక కౌన్సిలర్లు అధికారులు సిబ్బంది పట్టణ ప్రజలు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో చిత్తశుద్ధితో పట్టణ అభివృద్ధికి కృషి చేశామని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలియజేశారు. కరోనా సమయంలో వరదల సమయంలో ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు శ్రమించడం జరిగిందని ఆయన వివరించారు.

# జనవరి 28న మహేశ్వరంకి మందకృష్ణ మాదిగ రాక

వెయ్యి గొంతులుబిలక్ష డప్పుల ప్రదర్శనాను విజయవంతం చేయండి నేడు మాదిగ ప్రజా ప్రతినిధుల సమావేశం జరిగింది
ప్రజా గొంతుక,ప్రతినిధి మహేశ్వరం జనవరి 17 చిక్కిరి శ్రీకాంత్



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 28న మహేశ్వరం లో జరిగే వేల గొంతులు లక్షల డప్పులు మహా ప్రదర్శనను కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈరోజు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కనీ రవి మాదిగ , మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ప్రజా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ల నరసింహ మాదిగ , ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మెస్పి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్లు మద్దిలేటి మాదిగ, గట్ట గల్ల ప్రశాంత్ మాదిగ మరియు నాయకులు హాజరై మాదిగ ప్రజాప్రతినిధులు హనుమ గళ్ళ చంద్రన్న, మాజీ ఎంపిటిసి,యాచారం జంగయ్య మాజీ జడ్పిటిసి , ఒత్తుల రఘుపతి సీనియర్ నాయకులు, స్వర్ణ గంటి నందం మాజీ సర్పంచ్, దుబ్బచెర్ల మాజీసర్పంచ్ సత్యం, రావిరాల మాజీ సర్పంచ్ సురేష్ , నందిపల్లి మాజీ సర్పంచ్, వెంకటయ్య తుమ్మలూరు మాజీ ఎంపీటీసీ, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లు మడమ తిప్పకుండా మాదిగ జాతి రాజి లేని పోరాటం చేసిందన్నారు. ఈ పోరాట ఫలితంగా వర్గీకరణ ప్రక్రియ తుది దశకు చేరిన సందర్భంలో అమలులోకి తీసుకువచ్చేల చేసి అంతిమ ఘట్టాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత మాదిగ ప్రజా ప్రతినిధులు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయి సమయాన్ని ఈ కార్యక్రమానికి అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగాదేశమంతా ఎస్సీ వర్గీకరణ న్యాయమని మద్దతు తెలుపుతున్న మాల సామాజిక వర్గాల్లోని స్వార్థపరులు మాత్రం పట్టు విడవకుండా కుట్రలు కుతంత్రాలు చేస్తూ సామాజిక న్యాయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులకు ధన బలం, రాజకీయ బలం మీడియా బలం ఉందని అన్నారు. అందువల్లనే ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురాకుండా ప్రభుత్వానికి అడ్డు తగులుతున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కుట్రలకు డప్పుతోనే దీటైన సమాధానం చెప్తామని అన్నారు. వేల గొంతులు లక్షల డప్పులతో వర్గీకరణ వ్యతిరేకులను ఓడించి తీరుతామని అన్నారు. జనవరి28న ప్రతి ఇంటి నుండి ప్రతి ఒక్కరు సంకకు డప్పును వేసుకొని దండోరా మోగిస్తూ మహేశ్వరం కు తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ వ్యతిరేకుల గుండెల్లో దండోరా మోగించక తప్పదని హెచ్చరింస్తున్నం. 1000 డప్పులతో రంగారెడ్డి జిల్లా లోని ప్రతి గ్రామనికి గుడిసెకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలియజేస్తున్నాం అదేవిధంగా ఫిబ్రవరి 7న లక్షల డప్పులతో హైదరాబాద్ దిక్కులన్నీ పిక్కటిల్లెల రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి పల్లె నుంచి భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాంఈ కార్యక్రమంలోబుర్ర రవి మాదిగ,ఎర్ర కృష్ణ మాదిగ, జంగయ్య మాదిగ, శేఖర్ మాదిగ, నందిగామ నరసింహ మాదిగ, ప్రవీణ్ మాదిగ, కృష్ణ మాదిగ, సత్యం మాదిగ, దర్శన్ మాదిగ, జంగయ్య మాదిగ, మహేష్ మాదిగ, ఆగమయ్య మాదిగ, శంకరయ్య మాదిగ, నరసింహ మాదిగ, గణేష్ మాదిగ, అర్జున్ మాదిగ, యాదగిరి మాదిగ, స్వామి మాదిగ, మల్లేష్ మాదిగ, శివ మాదిగ, గొల్లూరు శ్రీశైలం మాదిగ, కొత్తగూడెం జగన్, యాచారం దశరథ మాదిగ, సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ సిఐ రంగకృష్ణ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 17:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తూప్రాన్ శ్రీ రంగకృష్ణను మర్యాదగాపూర్వకలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. పిల్లుట్ల గ్రామంలోని విషయాల గురించి సిఐతో మాట్లాడడం జరిగింది. పోలీస్ శాఖకు అన్ని విధాలుగా గ్రామం నుండి సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, దినేష్ రెడ్డి,మస్కూరి కన్నయ్య, బండారి శ్రీకాంత్, పిల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతు మహాధర్నాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణలో ఇచ్చిన హామీలు నెరవేర్చనోడు ఢిల్లీలో నెరవేరుస్తాడంట సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17 చిక్కిరి శ్రీకాంత్





పరిపాలించడం చేతగాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, తప్పుడు కేసులు పెట్టి ప్రజలను మభ్య పెట్టడమే తెలంగాణ రాష్ట్రంలో నడుస్తుందని తిరిగి ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఇది రేవంత్ సర్కారు పనితీరు అని సబితా ఇంద్రారెడ్డి గారు పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ పై ఘాటుగా స్పందించిన కేటీఆర్ రైతులను రుణమాఫీ పేరిట మోసం చేసిండు. రూ. 2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడు. కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదు. నీకు నిజాయితీ ఉంటే.. నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు పోదాం.. కొడంగల్‌కు పోదాం.. రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాను. ఉలుకు పలుకు లేదు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం.. నువ్వు కాకపోతే నీ మంత్రులను పంపించు. వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేసి పోతాం. చారాణా రుణమాఫీ కూడా కాలేదు. కానీ ఇవాళ ఢిల్లీకి పోయి రుణమాఫీ చేసిన అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు.కేసీఆర్ మీకు బిచ్చమేసినట్టు రైతుబంధు కింద రూ. 10 వేలు ఇస్తుండు.. నన్ను గెలిపిస్తే రూ. 15 వేలు ఇస్తానని అన్నాడు. ఏడాది దాటిపోయింది.. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎన్నికలప్పుడు రూ. 7600 కోట్లు రైతుబంధు వేసేందుకు మేం సిద్ధమైతే ఈసీకి ఉత్తరం రాసిండు రేవంత్ రెడ్డి. ఈ టైమ్‌లో వేస్తే కేసీఆర్‌కు ఓట్లు వేస్తారని చెబితే మోదీ ప్రభుత్వం ఆపింది. ఎన్నికలు అయిపోయాక రైతులను ఇబ్బంది పెట్టిండు.కేసీఆర్ హయాంలో నాట్లప్పుడు రైతుబంధు పడుతుండే.. ఇప్పుడు ఓట్లప్పుడు పడుతున్నాయి. కేసీఆర్ జమ చేసిన రూ. 7600 కోట్లను పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లప్పుడు వేసిండు. వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వలేదు. అందుకే ఇవాళ ధర్నా పెట్టాం. ఎందుకంటే.. ఇది ప్రారంభం మాత్రమే.. రాష్ట్రమంతా ధర్నాలు పెడుతాం. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 15 వేలు ఇవ్వాలి రైతుభరోసా. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. వానాకాలం రైతుబంధును ఎగ్గొట్టిండు.. దాన్ని కూడా విడిచి పెట్టొద్దు అని కేటీఆర్ చెప్పారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల పరిధిలోని టి.కొత్తగూడెం గ్రామంలోని నిరుపేద కుటుంబీకులు. కారం చెంచయ్య" ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయి,అభాగ్యులగా మారిన తరుణంలో.స్థానిక భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ క్లబ్ వారి సహకారంతో స్థానిక మండల నాయకుల సమన్వయంతో భాదితులకు అవసరపడే నిత్యవసర ఇంటి సామగ్రి ఆర్థికంగా కొంత నగదునుఏర్పాటుచేస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రజాసేవకుడు.నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు"ఈ కార్యక్రమంలోదుమ్మగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితమే ఒక ఆట – బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్

ఘనంగా నిర్దవెళ్ళి ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమం
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




జీవితాన్ని ఒక ఆటగా చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కసి, పట్టుదల, కృషి చేయడం అవసరమని బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్ అన్నారు. కేశంపేట మండలం నిర్దవెళ్ళి ప్రీమియర్ లీగ్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఆటగాడి ప్రయత్నాన్ని అభినందిస్తూ, ఆటల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగవుతుందని వై. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి, భవిష్యత్తులో వారు మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శ్రీశైలం గౌడ్, నాయకులు భూపాల్ రెడ్డి, జమాల్ ఖాన్, వెంకటేష్, సాజిద్, మురళీ, ఫైజాన్ ఖాన్, సుధాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఆటలను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజింగ్ సభ్యులను అతిథులు అభినందించారు.

## భక్తి శ్రద్ధలతో మారుమోగిన శివాలయం

శివస్వాములకు రుద్రాక్ష మాలలు దివ్య ఆశీర్వచనం
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

పెద్దయెల్కిచర్ల శివాలయంలో ఉమ్మడి కొందుర్గు, పరిగి, కుల్కచర్ల, ఫరూక్‌నగర్ మండలాలకు చెందిన అనేక మంది శివభక్తులు గురుస్వామి శ్రీశ్రీ కమ్మరి భూపాలాచారి గారి దివ్య కరకమలాల ద్వారా రుద్రాక్ష మాలలను ధరించారు. ఈ సందర్భంగా గురుస్వామి శివభక్తులకు నిష్టా నియమాలను వివరించి ఆశీస్సులు అందించారు. గురుస్వామి తన ప్రసంగంలో "మానవజన్మ అత్యంత మహత్తరమైనది" అని, ఇది భగవంతుణ్ణి సాక్షాత్కారం చేసుకునే అనువైన అవకాశం అని పేర్కొన్నారు. భగవంతుని ఆరాధన ద్వారా ఆత్మశుద్ధి సాధ్యమని, దీక్షా నియమాలను కచ్చితంగా పాటించాలని భక్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి, కుల్కచర్ల, ఫరూక్‌నగర్ మండలాలకు చెందిన శివభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో శివపంచాక్షరీ నామస్మరణతో శివాలయాన్ని మారుమోగించారు.శివభక్తులు ఆత్మశాంతి, భగవంతుని అనుగ్రహం కోసం ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని గురుస్వామి పిలుపునిచ్చారు.





## గుండాల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ పుట్టినరోజున క్రీడా పోటీలు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17 చిక్కిరి.శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా షహబాద్ మండలం రేగడి దోస్వాడ పరిధిలోని గుండాల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ పుట్టినరోజు మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు ఏర్పాటు చేశాడు. ఆడవారికి ముగ్గుల పోటీలు,క్రికెట్ మరి ఇతర ఆటల పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన గుండాల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్.అనంతరం గ్రామ ప్రజలు మరియు క్రీడాకారులు కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు.శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని,యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు.నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

# చింతల శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్ ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



కొందుర్గు మండల పరిధిలోని చింతల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నేడు నిర్వహించిన కళ్యాణ మహోత్సవం మరియు హనుమాన్ జయంతి కార్యక్రమాలలో మాజీ షాద్‌నగర్ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు భజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. పూజారి విజయకుమార్ స్వామి వారికి అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ:వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి చేయూతనందిస్తానని తెలిపారు.ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తుల కోసం కమిటీ మంచి ఏర్పాట్లు చేయడాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వహించిన ఎర్రగొమ్ము నర్సింలు కుటుంబాన్ని అభినందించారు.ముఖ్య అతిథులు.నారాయణ రెడ్డి షాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,ఈట గణేష్ రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్,ఎలుగంటి శ్రీధర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,శ్రీనివాస్ రెడ్డివైస్ చైర్మన్,రాఘవేందర్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్,తదితరులు పాల్గొన్నారు.సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.



# జమ్మికుంటలో డప్పుల దండోరా.

ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన.. ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

ఎస్సీవర్గీకరణఅమలుపరచాలని జమ్మికుంటలో డప్పుల దండోరా నిర్వహించారు.ఫిబ్రవరి7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనలో మద్దతుగా పాల్గొంటామని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తెలిపారు.జమ్మికుంట పట్టణంలో జరిగిన కార్యక్రమం డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాదిగ అధ్యక్షత న జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నలిగంటి శరత్ మాదిగ మాట్లాడుతూ " అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ఏ కులానికి అన్యాయం జరగదు,జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పోరాటం న్యాయమైంది కనుకనే సమాజం మొత్తం మద్దతుఇచ్చిందనిఅన్నారు.కానీ మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి,నేడుబలంగాప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆ అడ్డంకులను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులతో మండే మాదిగల గుండె చప్పుళ్ళును వినిపించడానికి శ్రీకారం చుట్టామని అన్నారు.మరొక్కసారి అన్ని సామాజిక వర్గాలలో ఉన్న కళా నేతలంతా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని అన్నారు.ఫిబ్రవరి 7 న జరుగు వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంలో కళానేతలు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే మొదటి నుండి (ఎం ఆర్ పి ఎస్ )కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ఎంతటి బలమైన పాత్రని కళానేతలు పోషించారో అదే విధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విజయానికి చేర్చడానికి కూడా అదే పాత్రను పోషిస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరొక్కసారి గజ్జె కట్టి గళం విప్పి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం నూతన పాటలను రూపొందించి ప్రజల్ని మరింత చైతన్యం చేస్తామని అన్నారు.అందులో భాగంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులంతా పాల్గొంటామని తెలిపారు.

# సొసైటీ రైతులకు సంక్రాంతి కానుక కేఎల్ఆర్

సొసైటీ బ్యాంకులో కాపు లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ:(పిఏసిఎస్)సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ.
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 17 చిక్కిరి.శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని సొసైటీ రైతులకు 4విడత రుణమాఫీ అయ్యింది అనిమహేశ్వరం సహకార సంఘంలో (పిఏసిఎస్)సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ తెలియజేశారు.సంక్రాంతి కానుకగా సొసైటీ చైర్మన్74 మంది రైతులకు గాను 48 లక్షలు విడుదల చేయడం జరిగింది బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రైతులు ఫోన్ చేసి అందం వ్యక్తం చేశారని తెలియజేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు న్యాయం జరుగుతుంది అని వ్యక్తం చేశారు.అలాగే అందరికీ రైతు భరోసా,రుణమాఫీ,ఇంద్రమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు త్వరలో జారీ చేయడం జరుగుతుంది.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నాను నాగుల సత్యనారాయణ.రేవంత్ రెడ్డి కి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్,దీప భాస్కర్ రెడ్డి మరి సీనియర్ కాంగ్రెస్ నాయకులకు నా మండల ప్రజల తరఫున నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.పూర్తి వివరాలకు కింది నెంబర్ కి సంప్రదించవలసిందిగా కోరుతున్నాం:(పిఏసిఎస్)సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ ఫోన్ నెంబర్: 99483 22764

# ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 17 (ప్రజాగొంతుక):



ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళు ్ళ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మరియు రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో భాగంగా ఈ నెల 16 నుండి 20 వరకు అధికారుల బృందం పర్యటించి అర్హులను గుర్తించే ప్రక్రియ మొదలైందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు.ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హుల ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోడం జరుగుతుందని, ప్రతి అర్హుడైన పేదవాడికి పథకం అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆశించారు.ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది.పేదవాడి కళలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు..ప్రతి కుటుంబానికి ఉండే సొంతింటి కళను నెరవెర్చే ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికి ప్రాధాన్యమిస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వారి ఇంటి వద్ద ఫోటో తీసి ఆప్ లో పొందుపరుస్తూ ఎవరి ఇల్లు వారే నిర్మించుకునే విధంగా ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.. ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి, దరఖాస్తు చేసుకొని వారికోసం దరఖాస్తు చేస్కోడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు దరఖాస్తు చేసుకున్న వారు చనిపోతే,వారి కుటుంబ సభ్యులు తిరిగి దరఖాస్తు చేసుకోడానికి అనువుగా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు.జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అందించే ప్రక్రియ ప్రభుత్వం ఇప్పటికె ప్రకటించడం అందరికి విదితమే అని,తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని,కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డుల పంపిణి ఉంటుందని స్పష్టం చేశారు..ఈ మేరకు రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది.అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుందని,మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్?బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

# ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నీ బ్యాంక్ మేనేజర్లతో సమావేశం.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిధి)



శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని బ్యాంక్ మేనేజర్లతో సమావేశం అయ్యారు,ఈ సంధర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్, మాట్లాడుతూ .. బ్యాంక్ ప్రాంతాన్ని పర్యవేక్షించడానికి వ్యూహాత్మకంగా బ్యాంక్ ముంధు,బ్యాంక్ లోపల మంచి సిసి కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేయడానికి మరియు చొరబాట్లను గుర్తించడానికి ఆధునిక అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. %ూువీ% లకు మనీ తీసుకొని వేలేటప్పుడు సెక్యూరిటీ సిబ్బందికి కేటాయించిన ఆయుధాని కలిగి ఉండి ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. %ూువీ% లో అలారం మరియు సిసి కెమెరాల పనితీరుని ఎల్లప్పుడు పరివేక్షితు ఉండాలన్నారు. బ్యాంక్ చుట్టు ప్రక్కల ఎవరైనా అపరిచిత్తులు అనుమానస్పదంగా తిరుగుతునట్లు అనిపిస్తే సెక్యూరిటీ సిబ్బంది వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిచాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ. నాగరాజు, మరియు బ్యాంక్ మేనేజర్స్ పాల్గొన్నారు.

# కొండాపూర్ లోని సమస్యలకు శాశ్వత పరిష్కారం : పిఏసి చైర్మన్ గాంధీ


శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 17 (ప్రజాగొంతుక):



కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడా విలేజ్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.దీనిపై పిఏసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కొత్తగూడా విలేజ్ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని పిఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కొత్తగూడా విలేజ్ లో పర్యటిస్తానని, కొత్తగూడా లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు సూచించారు.మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు అధికారులకు తెలియచేసారు . అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ వాసులు ఉట్ల దశరథ్, ప్రసాద్,కృష్ణ, శ్రీనివాస్, నరేష్, శ్రీహరి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్కా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేయాలి టిఎస్ జెప ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి దీక్షకు మద్దతు ఇచ్చి మాట్లాడిన పలువురు జర్నలిస్ట్ లు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:(జనవరి17**







జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఉద్యమాలను విడతలవారిగా కొనసాగిస్తామని పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు లు తెలిపారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతును ఇచ్చి సంఘీభావం ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు లను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని అన్నారు. జర్నలిస్టు లకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని తెలిపారు. జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని అన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు. తమ పిలుపును అందుకుని యూనియన్ లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, బూపతి రాములు, వేణుమాధవ్,పి. సైదిరెడ్డి, తొలిదశ ఉద్యమకారులు బొమ్మిడి లక్ష్మినారాయణ,బచ్చు పురుషోత్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు, కొండ్లె క్రిష్ణయ్య, జలగం మల్లేష్, గట్టు అశోక్, క్యూ న్యూస్ రిపోర్టర్ శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, దేవరగట్ల సతీష్, మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్, పాషా, పడిసిరి వెంకట్, వల్దాస్ శంకర్, అహ్మద్ లతో పాటు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్ , శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బూడిద యాదగిరి

వలిగొండ జనవరి 17 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామానికి చెందిన బూడిద యాదగిరి ఉద్యోగానికి వెళ్తూ భువనగిరి వలిగొండ మధ్యలో అనాజిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు యాదగిరి రైల్వే ట్రక్కు మెన్.డ్యూటీ కి వెళ్తున్న క్రమంలో లారీ ఢీకొట్టింది తీవ్ర గాయాలైన యాదగిరిని ఈ ఎమీ టి రాజేందర్ పైలెట్ లింగస్వామి 108 వాహనంలో లాలగూడా రైల్వే ప్రభుత్వఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు

# విది నిర్వహణలో అంకిత భావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలి డి. ఉదయ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)





శుక్రవారం ఈ రోజు మెదక్ జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం పరేడ్ గ్రౌండ్ లో మెదక్ జిల్లా సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) శిక్షణ లో భాగంగా జిల్లా అదనపు ఎస్.పి.ఎస్. మహేందర్ గారి ఆధ్వర్యంలో ఏఆర్ డి.ఎస్.పి.రంగ నాయక్ మరియు అడ్మిన్ ఆర్.ఐ శైలెంధర్, శిక్షణలో సాయుధ దళ సిబ్బంది, అధికారులకు సాయుధ దళాల వార్షిక పునరుచ్చరణ (మోబిలైజేషన్) శిక్షణ కార్యక్రమం ప్రారంభం అయింది. ఇందులో భాగంగా సిబ్బందికి ప్రతి రోజు ఉదయం ఫిజికల్ ట్రైనింగ్ మరియు పెరేడ్, మాబ్ ఆపరేషన్, ఆయుధాల శిక్షణ, నాకబంది, మరియు విఐపి, వివిఐపి, సెక్యూరిటీ మరియు ఇతర అంశాలపై శిక్షణ క్లాసులు ఆర్.ఐ లు అడ్మిన్ ఆర్.ఐ శ్రీ. శైలెంధర్, ఆర్ఎస్ఐలు నరేష్,భవానీ కుమార్, మహిపాల్ .సుభాష్, .యశ్వంత్ రావ్, శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్, మాట్లాడుతూ ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ పోలీసులతో సంయుక్తంగా లా అండ్ ఆర్డర్ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఆర్ సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు, వారిని కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సమాయత్తం చేసేందుకు ఆన్యువల్ మొబిలైజేషన్ లో భాగంగా ఈ ప్రాక్టీస్ విధి నిర్వహణలో భాగంగా దోహదపడుతుందన్నారు. ఆన్యువల్ మొబిలైజేషన్ లో భాగంగా ఏఆర్ సిబ్బందికి వారు రోజువారి నిర్వహించే విధుల పట్ల, తదితర అంశాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో ఉండి శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని తద్వారా ప్రవర్తనలో మార్పు చెందాలని శిక్షణ ద్వారా మన జీవన విధానం మెరుగుపరచుకోవచ్చు అని తెలిపారు. శిక్షణ ద్వారా సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్పింపబడుతుంది. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుంది. సమీపం నుంచి ప్రత్యర్ధిని ఎదుర్కోవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాల గురించి సిబ్బంది ఇలాంటి శిక్షణ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.అలాగే పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ, శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, సమయం దొరికినప్పుడు ఆరోగ్యం పై దృష్టి పెట్టి ప్రతిరోజు వ్యాయామం చేసుకోవాలని పోలీసులు ఆరోగ్య పరంగా దృఢంగా ఉన్నప్పుడే బాగా పని చేయగలుగుతారని ఎస్పీ తెలిపారు.

# సుధా బ్యాంక్ రజతోత్సవ వేడుకలు ప్రారంభం

**ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 17) సూర్యాపేట:**





సూర్యాపేట పట్టణంలో సుధా బ్యాంక్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం సుధా బ్యాంకులో రజతోత్సవ వేడుకలను బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ లు ప్రారంభించారు. బ్యాంకులోని మినీ ఆడిటోరియంలో జరిగిన వేడుకల కార్యక్రమం లో చైర్మన్ మీలా మహదేవ్ కేక్ కట్ స్వీట్స్ పంపిణీ చేశారు.సూర్యాపేట సర్వీస్ బ్రాంచ్ లో కొత్తగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్ లాకర్లను ప్రారంభించి మొదటి లాకర్ ను భాగ్యశ్రీ వెంకన్న కు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలు సందర్భంగా 3 రోజుల పాటు వేడుకలు నిర్వ హిస్తునట్లు ఇస్తున్నట్లు వారు తెలిపారు.అందులో భాగంగా ఈనెల 18 శనివారం పుష్య బహుళ పంచమి సందర్భంగా 22వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు సూర్యాపేటలోని త్రివేణి గార్డెన్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత విధ్వంసురాలు డాక్టర్ ద్వారం లక్ష్మీ ని సన్మానించనున్నట్లు తెలిపారు. పోపూరి పల్లవి చే కర్ణాటక గాత్ర కచేరి తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అందులో బాగంగా రజతోత్సవ, త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల డైరెక్టర్లు బొనగిరి భాస్కర్, కక్కిరేని చంద్రశేఖర్, శంకర్ లాల్, ఏపూరి శ్రవణ్ కుమార్, బానావత్ సుజాత, డాక్టర్ మీలా సందీప్ పుర ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా ,తోట శ్యామ్ ,గుడిపూడి వెంకటేశ్వరరావు, అప్పంశ్రీనివాసరావు గాలి శ్రీనివాస్, భాగ్యశ్రీ వెంకన్న, తోట సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి ఫాస్ట్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మేనేజర్లు సైదులు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి నల్లమల వాసి మండికారి బాలాజీ ఎంపికయ్యారు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలుగు భాష,తెలుగు సంస్కృతి,తెలుగు వైభవం,తెలుగు సాహిత్యం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతూ ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన మొదటి సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరమ్,వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న విజయవాడలో జరుగుతున్న జాతీయ ప్రతిభా పురస్కారానికి అచ్చంపేట నల్లమల్ల ప్రాంతానికి చెందిన ప్రముఖ వచనకవి మండికారి బాలాజీ ఎంపికయ్యారు. వీరికి శ్రీశ్రీ కళావేదిక సీఈఓ కత్తిమండ ప్రతాప్,తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం అంద జేయనున్నారని శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,కార్యదర్శి ఈశ్వరీ బాయిలు పంపిన ఆహ్వానంలో తెలియజేశారు. శ్రీశ్రీ కళావేదికలో మండికారి బాలాజీ అనేక సామాజిక అంశాలయిన కుల రక్కసి, యువతపై డ్రగ్స్ ప్రభావం,స్నేహం,చరవాని,దేశభక్తి, సోషల్ మీడియా,మానవనైజం,భ్రూణ, హత్యలు,వృద్ధాశ్రమం,ప్రకృతి భీభత్సం, స్వాతంత్ర్య సమర యోధులు, బతుకు జట్కాబండి,ఆమె,మనిషి మానవత్వం, ఓటు నోటు,యువత భవిత, మాయమైపోతున్న మనిషి,నైజం, మంతకలుస్తున్న మానవత్వం, పర్యావరణానికో మొక్క నాటుదాం, తెలుగు జాతికీర్తి శిఖరం ఎన్టీఆర్, పుడమి తల్లి అంశాలపై చేసిన రచనలు టాప్ లిస్టులో నిలిచాయి. సామాజిక అంశాలపై రచనలను ప్రోత్సహిస్తూ చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తున్న శ్రీశ్రీ కళావేదిక సారధి కత్తిమండ ప్రతాప్ మండికారి బాలాజీ కి జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడంపై హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు అయన తెలిపారు. బాలాజీ కి పురస్కారం రావడం పట్ల దక్షిణ భారత కటిక్ సంఘం అధ్యక్షులు డబ్బికార్ శ్రీనివాసులు,ప్రముఖ సాహిత్య మిత్రులు కళ్యాణ్ కార్ గోపాల్ జీ, కమలేకర్ నాగేశ్వర్ రావు,మల్లేకేడి రామోజీ,పోల సాయి జ్యోతి, మిత్రమండలి సభ్యులు,అంజనీమాత సేవాసమితి సభ్యులు తదితరులు అభినందనలు తెలిపారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జనవరి 17 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగులో ఉన్న మంజీర పైప్ లైన్ పనులను మంజూరు చేయాలని,హాఫీజ్ పెట్ ఫ్లైఓవర్ నుంచి హుడా కాలనీ వరకు మంజీర రోడ్డులో చేపట్టిన సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆదేశించారు.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో,గౌరవ మున్సిపల్ శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు దిశనిర్దేశంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని,మంజీర పైప్ లైన్ పనులతో ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేవిధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడం జరిగింది అన్నారు. శుక్రవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ మంజీర రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ డీఈ ఏఈ ఇతర డివిజన్ నాయకులతో కలిసి పరిశీలించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ,మౌళికవసతులు కల్పనకు పెద్దపిట వేస్తామని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా,ప్రజలకు సౌకర్యవంతమైన,మెరుగైన జీవన విధానాన్ని,సౌకర్యం కల్పించడం కోసం తమ శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వీరేందర్ గౌడ్,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్,కాలనీ సభ్యులు నారాయణ రావు,కృష్ణ మూర్తి,ప్రసాద్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలందరికీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలి

సంజీవపురం చింతల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో వెలిసిన చింతల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా, ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలపై చింతల వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పల్లెలన్నీ పచ్చని పంటలతో విరాజిల్లాలని స్వామి వారిని వేడుకున్నాను" అని చెప్పారు. అలాగే, ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందించేందుకు మరియు ఎంపీ తో మాట్లాడి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజమోళి రాఘవేందర్ గౌడ్, వైస్ చైర్మన్ లంకాల రామకృష్ణారెడ్డి, సభ్యులు దాసరి నర్సింలు, మాజీ సర్పంచులు గోవింద్, లింగం గౌడ్, మాజీ ఎంపీటీసీలు మాసయ్య గౌడ్, వీరేష్, బిజెపి నాయకులు గుండేటి శివారెడ్డి, చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, చేగు సుధాకర్ అప్ప, బాల్ రెడ్డి, పల్లెమోని గోపాల్, చెన్నయ్య ముదిరాజ్, గడ్డమిది రవి, రఘు, మిద్దె గణేష్, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మహేష్, రాజేష్, మరాఠి సురేష్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం....

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలోని ,బండ నాగారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై భూమి పూజ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు అందులో భాగంగానే బండ నాగారం గ్రామంలో నూతనదుర్గమ్మ గుడి దారిలో ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు





అనంతరం గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా కార్యక్రమాలు ఈనెల 26 నుంచి అమలు చేస్తామని అన్నారు,జనగామ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరిరాములు మాట్లాడుతూ, బండ నాగారం గ్రామంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని, గ్రామంలో ఇండ్లు రేషన్ కార్డులు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ,కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కొప్పురపు విప్లవ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు, ఎద్దు హరీష్, మాజీ కొడవటూరు దేవస్థానం డైరెక్టర్ చల్లా సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగిలి స్వామి, పూజారి జంగిలి ఆంజనేయులు,చల్లా రమేష్ రెడ్డి, ఇజ్జగిరి పరశురాములు, ఇజ్జగిరి నరేష్,ఆరేళ్ల భాస్కర్, గౌరారం కనకయ్య, యూత్ నాయకులు దామెర సురేష్, ఇజ్జగిరి శేఖర్ పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీల్డ్ టెండర్లు ఖరారు

ప్రజా గొంతుక పాపన్నపేట,న్యూస్:మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో 2025 మాఘ అమావాస్య,మహా శివరాత్రి జాతర నిర్వహణకు శుక్రవారం ఈఓ కార్యాలయంలో సీల్డ్ టెండర్లు నిర్వహించారు. 1).తడకల పందిర్లు వేయడానికి రూ. 2.34 లక్షలకు ఎన్.కవిత హక్కు పొందారు. 2).తాత్కాలిక విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేయుటకు రూ. 3.40 లక్షలకు టి.అశోక్ ఈ హక్కు పొందారని ఆలయ ఈఓ చంద్రశేఖర్ తెలిపారు.ఇందులో భాగంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి,శ్యామ్,తదితరులు ఉన్నారు.



# పాస్టర్ దారావత్ సక్రం నాయక్ ఆదరణ సభ

సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ జి. బి. బి. యం సంస్థ వ్యవస్థాపకులు రెవ. డా. కె. శ్రీనివాస్ సుజాత నాయక్ చివ్వేంల అధ్యక్షులు: రెవ. గుగులోతు బాలాజీ నాయక్ రీచ్ ఇండియా డైరెక్టర్: ధరవత్ లాకు నాయక్ చార్లెట్ హెూం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి17) సూర్యాపేట:



స్థానిక చివ్వేంల మండల కేంద్రంలోని పాండ్య నాయక్ తండా కీ.శే పాస్టర్ దారావత్ సక్రం నాయక్ తన స్వగృహం నందు ఈ రోజు ఆదరణ కూడిక నిర్వహించడం జరిగింది.భార్య ధరవత్ అనసూర్య, ధరవాత్ షాలేం, ధరవత్ సాత్విక్, బంధువులు పాల్గొనగ, ఈ సభకు ముఖ్య అతిధులుగా జి. బి. బి. యం సంస్థ వ్యవస్థాపకులు రెవ. డా. కె. శ్రీనివాస్ సుజాత నాయక్ లు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిషప్ డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ గొప్ప దైవజనులను కోల్పోయినమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,చివ్వేంల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.గుగులోతు బాలాజీ నాయక్, రీచ్ ఇండియా వ్యవస్థాపకులు ధరవత్ లాకు రేణుక నాయక్, పెన్ పహాడ్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, బానోత్ సుధాకర్ నాయక్ , రెవ. డా. పంది మార్కు, రెవ. తీగల జాన్సన్, పాస్టర్ అదిమల్ల సందీప్,పాస్టర్ వరికుప్పల మత్తయి,పాస్టర్ బి.మోతిలాల్ నాయక్ ,పాస్టర్ బి.లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..ట్రాఫిక్ ఏసిపి నరసింహులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల వ్యాన్ అసోసియేషన్ వారి కార్యాలయం ఆవరణలో ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ చిహ్నాల, రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసిపి జాడి. నరసింహులు ముఖ్యఅతిథిగా హాజరై డ్రైవర్స్ తో మాట్లాడడం జరిగింది సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ,గత సంవత్సరంలో నాలుగు లక్షల ప్రమాదాలు జరగగ అందులో 1,73 వేల పైచిలుకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. అందులో ఎక్కువ శాతం యువతే ఉంటుందని చిన్నచిన్న తప్పిదల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇట్టి ప్రభావం దేశ ఆర్థిక ప్రగతి నష్టం కలిగిస్తుంది అని అన్నారు. వ్యాన్ డ్రైవర్ వాహనం నడిపే సమయంలో రోడ్డుపై ఉన్న చిహ్నాలను గురించి అవగాహన కలిగి జాగ్రత్తగా గమనిస్తూ వాహనాల నడపాలని, వాహనాలను రహదారిపై ఆపినప్పుడు పూర్తిగా రోడ్డున దింపి ఆపాలని సూచించారు. అదేవిధంగా వ్యాన్లు రాత్రి వేళలో ప్రయాణం చేసినప్పుడు గాని పార్కింగ్ చేసినప్పుడు గాని ఆ మార్గంలో ప్రయాణం చేసే ఇతర వాహనాలకు వాహనం కనిపించే విధంగా వ్యాన్ ఇరుపక్కల వెనుక భాగంలో కూడా రేడియం స్టిక్కర్ను అంటించాలని, వాహనం ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఆగిపోయి నట్లయితే వాహనం చుట్టూ జాగ్రత్తలు పాటిస్తూ ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా సూచికలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని డ్రైవర్లకి అవగాహన కల్పించడం జరిగింది. పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, ఎస్ ఐ సహదేవ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పారదర్శక సర్వే.

సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)



శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని చైతన్యపురి కాలనీ వార్డ్ నెంబర్ 9 రేషన్ కార్డు వెరిఫికేషన్ మరియు నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి లోని నాన్ కల్టివేషన్ ల్యాండ్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి సర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం, అమలు చేస్తున్నట్లు రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి 12 వేలు పెట్టుబడి సహాయం అందుతుందన్నారు.భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, చెప్పారు.అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన తయారు చేయాలన్నారు.అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న ఈ సర్వే ప్రక్రియలోదారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, ఫార్మ్ లో క్రమ పద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగట్టు చైర్మన్ ను సన్మానించిన పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 17) సూర్యాపేట:




పెద్దగట్టు చైర్మన్ పోలబోయిన నర్సయ్య యాదవ్ ను పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో రెండవ అతిపెద్ద జాతర జరిగే పెద్దగట్టు లింగమంతుల దేవాలయం చైర్మన్ గా పోలబోయిన నర్సయ్య యాదవ్ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ లకు ధన్యవాదములు తెలిపారు. గురువారం నాడు పెద్దగట్టు చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పోలబోయిన నర్సయ్య యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. లక్షలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాతర ప్రశాంతగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్ నాయకులు కలకోట లక్ష్మయ్య, బిక్కుమళ్ల కృష్ణ, బెలిదె శ్రీనివాసులు, పబ్బతి వేణుమాధవ్, వెంపటి శభరినాథ్, గుండా శ్రీధర్ , మిట్టపల్లి రమేష్, తెరటపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే బృందానికి పలు సూచనలు చేసిన తహసీల్దార్ యాకన్న

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:ఓదెలమండలం లోని పలు గ్రామాల్లో శుక్రవారం రైతు భరోసాలబ్ధి దారుల గుర్తింపు వ్యవసాయ యోగ్యం కానీ భూముల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నారు. కనగర్తి లో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ యకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వే బృందానికి తగిన సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న నాలుగు పథకాల్లో అర్హత కలిగిన ఒక్క లబ్ధిదారుడు తప్పకుండా అలాగే ఒక్క అర్హత లేని వారికి కూడా లబ్ధి చెందకుండా సర్వే చేయాలని సూచించారు. కనగర్తి గ్రామంలో వ్యవసాయ యోగ్యం కానీ భూమిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 21 వ తేది నుండి గ్రామ సభలు నిర్వహించి పథకాల అర్హుల జాబితాను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ యకన్న మండల వ్యవసాయ అధికారి భాస్కర్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో అర్హుల ఎంపికకు సర్వే పనులు పూర్తి చేయాలి...

పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితా ఎంపికకు చేపట్టిన సర్వే పనులు రెండు రోజులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బంధం పల్లిలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ సర్వే పెద్దపల్లి పట్టణంలో 2 రోజులలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వార్డు సమావేశాలు నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ స్వప్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ కు కే.ఎల్.ఎన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా నియమించిన వైస్ చైర్మన్ షేక్ బషీర్ ను టి.పి.సి.సి ప్రచార కమిటీ కో ఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచారు.ఈ సందర్భంగా కె.ఎల్.ఎన్ మాట్లాడుతూ ప్రజా బలం ఉన్న కార్మిక నాయకుడు బషీర్ కు మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ బషీర్ అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, కౌండిన్య గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు మొక్క రమేష్ గౌడ్,గుండు వేలాద్రి గౌడ్, యరగాని నాగ శేషు గౌడ్,కారింగుల అరవింద్ గౌడ్,కాసాని వీరబాబు గౌడ్, పుట్ట వెంకటేష్ గౌడ్,కారింగుల శ్రీనివాస్ గౌడ్,యరగాని సతీష్ కుమార్,యరగాని పవన్ కుమార్,కె.ఎల్.ఎన్ యువసేన మిత్రమండలి సభ్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యరాజు,శీలం ధనేష్ నాయుడు,చలిగంటి ప్రసాద్,నంచర్ల జగన్నాథ చారి,బండి సత్తార్, భూమా శ్రీనివాస్, కొండురి వీరయ్య, కావేటి రవి,సట్టు గోపాలకృష్ణ, పొనుగోటి శివ తదితరులు పాల్గొన్నారు.



# బస్తీ దవఖాన స్టాఫ్ నర్స్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సునీత

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మగ్దుంనగర్ బస్తీ దావఖాన నందు నర్సింగ్ ఆఫీసర్ లేక పేషెంట్లు ఇబ్బందిపడుతుండటంతో పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ని రిక్వెస్ట్ చేయగా మంత్రి ఆదేశాల మేరకు గుండు సునీత ని స్టాఫ్ నర్స్ గా బస్తీ దావఖాన నందు నియమించటం జరిగినది. శుక్రవారం ఆమె నర్సింగ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది బస్తీ దవఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అష్రఫ్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిదండ వీరారెడ్డి గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ గౌడ్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సైదా అటెండర్ సురేష్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో వీరా రెడ్డి మాట్లాడుతూ మద్దూర్ నగర్ మరియు ఎర్రగట్టు ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వచ్చిందని ఈ యొక్క అవకాశాన్ని మగ్దుంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కి బస్తీ దావఖాన అభివృద్ధిలో తోడ్పాటు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.




# పెబ్బేరు మున్సిపల్ కమిషన్ గారికి వినతి పత్రం అందజేసిన సాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణం సాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణ దాసు బాలకృష్ణ గౌరవ అధ్యక్షులు నదుర్ల శంకర్ ప్రధాన కార్యదర్శి నదుర్ల సురేష్ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ గారికి కమ్యూనిటీహాల్ కొరకు స్థలం మరియు కమ్యూనిటీ హాల్ నిర్మాణంకొరకు నిధులు మంజూరు చెయగలరని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు నారాయణ దాసు, బాలకృష్ణ, గౌరవ అధ్యక్షు సదుర్ల శంకర్, ప్రధాన కార్యదర్శిసదుర్ల సురేష్, నారాయణ దాస్, చంద్రశేఖర్,సదుర్ల శాంతన్న, ఆరేపల్లి రాజేష్, దొడ్ల వరదరాజు, ఆంజనేయులు, అజ్జకొల్లు కృష్ణ, రవి, యముగడ్డ పరమేష్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, “చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలో ఉప ఎన్నిక రాబోతోంది. కేసీఆర్‌కు ఓటేసి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే గెలిచాడు. ఇప్పుడు రేవంత్ రెడ్డి వచ్చి అభివృద్ధి కోసం పోయాను అని అంటున్నారు. అయితే ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా? ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చారా?” అని ప్రశ్నించారు.కేటీఆర్, “రైతు భరోసా వేయనందుకు, వానాకాలంలో రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హింసించినందుకు... కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం.” అని అన్నారు.కేటీఆర్, “రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలని చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చినట్టు చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు.” అని కూడా అన్నారు.అంతేకాకుండా, “70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకో... రైతు భరోసా ఇవ్వాలని కోరుతున్నాం.” అని కేటీఆర్ పేర్కొన్నారు.“ఇది ఆరంభం మాత్రమేం... రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తూనే ఉంటాం... ఎన్ని కేసులు పెట్టినా, జైలుకి పంపించినా, రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటాం.” అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్

ప్రజా గొంతుక జనవరి 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా జరగాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారుల ఎంపిక లో జాబ్ కార్డులు,రేషన్ కార్డులు ఇతర ఇతర ప్రుఫ్స్ ద్వారా ఎంపిక సరైనది కాదని అన్నారు.నిరు పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినప్పటికి గ్రామపంచాయతీలల్లో బడ్జెట్ కేటాయించకపోవడంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామీణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా మూలుగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మండలంలోని ఉన్న ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరీ నాగేశ్వరరావు,మాలోతు రావుజా,ఊకంటి రవికుమార్,నిమ్మల మధు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 17:

బడుగు బలహీన వర్గ ఆశాజ్యోతి అనుక్షణం అడుగు బిసి వర్గాల కోసం పోరాడే ప్రజా నాయకుడు ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ మరియు శంభుని రాజకుమార్ గౌడ్, సూరారం స్వామి, మరియు మిత్రులు కలిసి తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డ్లు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి...

**పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**





బ్యాంకు అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి పేర్కొన్నారు. శుక్రవారం సిపి కార్యాలయంలో కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఎసిపి లు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి లో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,,రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకు లు, 79 ఏటీఎం సెంటర్స్ ,మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సిపి ఆదేశించారు.నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రామగుండము కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద స్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు సెక్యూరిటీని నియమించాలని, దోపిడీ సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దానిపై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ ను ఏర్పాటు హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ అందించాలి.సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలి. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండండి. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా డీవీర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డీవీర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో దాచాలి.అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లో భాగమైన నిజమైన కస్టమర్‌లు మరియు అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి మరియు ఆయుదాలు ఉపయోగం పై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్, బ్యాంకు లోపల మరియు బయట పరిసరాలను,వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలి. బ్యాంక్ అధికారులను కూడా ఆదేశించారు.ఏటీఏమ్ల్లో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్‌లైన్ మరియు పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఉంచాలి, తద్వారా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అవి సులభంగా కనిపిస్తాయి. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులను రోజుకి తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం ఉంచాలి.పని వేళల్లో మరియు తర్వాత బ్యాంకు ఆవరణలో కూర్చోవడానికి బదులు, బయట ప్రధాన ద్వారం వద్ద ఉండి అప్రమత్తంగా విదులు నిర్వహించాలి బ్యాంకు సమయం తరువాత బ్యాంకు ను పూర్తిగా డోర్స్ క్లోజ్ చేసి పని చేసుకోవాలి.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి వారిని దోచుకుంటారు. బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని సూచించారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు...

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని వారు పాస్ పోర్ట్ కోసం, ఉద్యోగ నియామకాల కోసం, బయట దేశాలకు వెళ్లడం కోసం, తదితర కంపెనీ, సంస్థలు, పరిశ్రమలలో పనిచేయడం కోసం పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (పీవీసీ) పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ (పీసీసీ) కోసం దరఖాస్తు లు చేసుకొనే వారు కొంతమంది వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన కూడా తమపై ఏలాంటి కేసులు లేవని పోలీస్ కేసుల క్లియరెన్స్ నిమిత్తం తప్పుడు అఫిడవిట్ లు సమర్పించడం జరుగుతుంది. రామగుండం కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది వారి దరఖాస్తు ఆధారంగా విచారణ చేసినప్పుడు కొంతమంది పై కేసులు నమోదు కాబడినవి అని గుర్తించడం జరిగింది. గతంలో కూడా తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు తప్పుడు అఫిడవిట్ లు ఇచ్చిన సుమారు 20 మందిని స్పెషల్ బ్రాంచ్ వారు గుర్తించడం జరిగింది వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. భవిష్యత్తు లో కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరు తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ హెచ్చరించారు. అఫిడవిట్ నోటరీ చేసే వాళ్ళు కూడా మీ దగ్గరకు అఫిడవిట్ కోసం వచ్చే వాళ్లకు కూడా తప్పుడు సమాచారంతో అఫిడవిట్ సమర్పిస్తే విచారణలో పోలీసు వారు గుర్తించడం ద్వారా కేసులు నమోదు కాబడతాయని తెలియజేయాలని సూచించారు.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి.
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





సమైక్యత జిల్లా కలెక్టరేట్ నుంచి పనిచేసే ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కార్యాలయాల నిర్వహణ సరిగ్గా లేవని, టాయిలెట్స్ మెయింటెనెన్స్ మరింత మెరుగ్గా ఉండాలని అన్నారు. మన కార్యాలయాలో విధులు నిర్వహించే సిబ్బంది డైనింగ్ హాల్ వద్ద లంచ్ చేయాలని, ఆ డైనింగ్ హాల్ ను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యాలయ రికార్డులు సరిగ్గా పెట్టుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని అన్నారు. మన కార్యాలయంలో అనవసరమైన రికార్డులు , చాలా పాతకాలం నాటి ఫర్నిచర్ ను తొలగించాలని అన్నారు.మన కార్యాలయాల్లో పాత పాడైపోయిన బీరువాలు అధికంగా ఉండటం వల్ల ఎక్కువ ప్లేస్ వాటికి పోతుందని, వాటి స్థానంలో నూతన ఫర్నిచర్ ఏర్పాటు చేస్తే మనకు స్పేస్ దొరుకుతుందని అన్నారు. రాబోయే నాలుగు రోజులలో కార్యాలయంలోని స్టాఫ్ వినియోగించుకుని ప్రతి కార్యాలయం శుభ్రం చేసుకోవాలని అన్నారు. మన కార్యాలయంలో ఒక ఫైల్ ఎక్కడ ఉంది అంటే వెంటనే తీసే విధంగా సర్దుకోవాలని, గజి బిజిగా ఫైల్స్ పెట్టడం వల్ల అత్యవసర సమయాలో దొరకడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఆఫీస్ పారిశుధ్య నిర్వహణ పట్ల బాధ్యతగా ఉండాలని, తమ కార్యాలయంతో పాటు కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఫ్లోర్ వద్ద అదనంగా మరో మూడు పైప్ లైన్ ఔట్ లెట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. మన కార్యాలయంలోని పాత పాడైపోయిన ప్రస్తుతం ఉపయోగంలో లేని ప్రింటర్లు సామాన్లను వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, కార్యాలయ డ్యూటీ సమయంలో క్షేత్రస్థాయి తనిఖీలకు వెళితే రికార్డులలో ఆ వివరాలు నమోదు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**



జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండంలోని తబిత సంరక్షణ కేంద్రం పిల్లలు వచ్చి కలిసారు. తబిత ఆశ్రమంలో చదువుతున్న 10 మంది విద్యార్థులను గుర్తించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వారికి భూపాల్ పల్లి జిల్లా కాటారం ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించారు. ఇటీవల సంక్రాంతి సెలవులకు ఆశ్రమానికి వచ్చిన పిల్లలు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ బాగా చదువు కుంటున్నామని, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మనకు జీవితంలో అనేక కష్టాలు, బాధలు వస్తాయని, వాటిని అధిగమించి ధైర్యంగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని కలెక్టర్ పిల్లలకు సూచించారు. ప్రతిరోజు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఉల్లాస వాతావరణంలో చదువుకోవాలని, చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గురుకులాల్లో సీట్ ఇప్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ కు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ కు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్,జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై గ్రామ స్థాయిలో అవగాహన

రోడ్డు నియమ, నిబంధనలను తప్పక పాటించాలి జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోతే మండల వాహన దారులకు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తతో పాటు , పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా గ్రామాల, మండలాలలో వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలన తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా కారు మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య, సహాయ వాహనా అధికారులు పాల్గొన్నారు.

